
# పల్లేరుగాయలు

## ఎలికట్టె శంకర్ రావు

పార్టి రంగారావు వొరం మీద నడుస్తుండు. బక్కపల్సని వొల్లు, కండ్లద్దాలు.. తెల్లలుంగి పైకెగగట్టిండు. బురద జారుతుంటె జాగర్తగా ఒక్కొక్క అడుగేస్తుండు. చుట్టు పచ్చటి పొలం. వొరి ఆకులు గరుకు గరుకుగా కాల్లకు రాసుకుంటున్నయ్.



'ఇద్దరు జీతగాల్లు.. ముదాం యీన్నేజస్తరు. ఓ మెదిజూస్కుకోరు. బుంగ జూసుకరోరు' యెంద్రకిచ్చ బుంగ కనబడే సరికి చిటపటలాడిండు.

రంగారావు యెన్కంగనే అడుగుల అడుగేసుకుంట నడుస్తుండు. గొల్ల పెద్దులు. ఆ మాటిని దబదబా నాలుగడుగులేసి బుంగను తొక్కిండు. బురద కాల్లను నీల్లల్ల అటిటు బొలిపి కడుక్కుండు.

రంగారావు సుట్టూరపొలాన్ని తేరిపార జూసుకుండు. పదెకరాలు. ఏకాండికిత్త. ఇదొక్కటే యింత నీల్ల వొసర్తుండి యిజ్జత్ దక్కిస్తుంది అనుకుండు. ఇంక అయిన బాగానికొచ్చిన ముప్పయ్ యెకరాలల్ల పెద్దగ అక్కరకు రాని యెల్గటిపంటే.

'దొరా! మతిలబెట్టుకోరి, తమరు తల్సుకుంటె కాదా? లేదంటె వుత్తపున్నెనికి వొదిలిపెట్టి పోవాలె' గొల్ల పెద్దులు తన యిల్లు సంగతి చెపుతుండు.

దేనికైనా రాతుండాలె. తనెంత కస్టపడ్డడు? నోరు గట్టేసుకొని యెట్ల యెన్కేసుకుండు. తన కొడుకులెంత శెమట దీసిండ్రు? యింతకాలం పాతూల్లె గుడిసెల్నే గడిసె. ఇయ్యాల యింత కలిగి సిమిటి యింట్లె ఉందామని కాయిశుపడి కట్టుకొనె. ఆర్నెల్లు కాదాయె సక్కంగ. అప్పుడే వొదిలిపెట్టే యాల్లొచ్చె. తల్సుకొని పెద్దులు అతలా కుతలమై తుండు.

'ఇపుడూ.. మన శేతుల లేదుగద పెద్దులూ.. సర్పంచినో మాట అడుగుదాం. పైన గూడ కనుక్కో వాలె గదా?' రంగారావు సన్నగ వొత్తిన మీసకట్టును తడుముకుండు. పెదవుల మీద సన్నటి నవ్వు మెరిసి మాయమైంది.

బాయి యొత్తులకు దిగి యాపపుల్లబడేసి కాల్లు మొకం కడుక్కుండు రంగారావు. కాల్లుజేతులు తూడ్సుకుంట నాలుగు పగ్గాల దూరాన వున్న రోడ్డుకల్ల సూపుదిప్పిండు.

తబుండ్లోలు ముస్తాదులేసుకొని పోతుండ్రు. ఉత్తరం బాజు సొంతం తాటివొనం. సుట్టుపక్కల ఊల్లల్ల లేని కల్లు. తాగే దిక్కులేక యెండకాలం కుడి తిగావులు నింతుంటది.

రోడ్డెక్కిండ్రు. రంగారావును జూసి తవుండ్లోల్లు లొట్టి శేతులతో యాతనపడకుంట 'దండమయా' అన్నరు. సైకిండ్ల మీదొచ్చే పడుసోల్లు గబుక్కున దిగి దండాలు బెడుతుండ్రు.

రోడ్డు రొండురోకుల గోలు. ఆటిమీద సుత్తి కొడవండ్లు, అస్త గుర్తులు. పారీటల జెండాలు రంగులెలిసి గాలికెగురుతున్నయ్.

గోరీలను పశానుతంగ సూస్తున్న రంగారావుకు గతం వైకుంటం ఆటల బొమ్మలోలిగ తిరిగింది.

తాల్లపెల్లిల తన శిన్నపుడు గోరీలనేయి లేవు. ఒకటి రొండున్నా అయి కాలందీరి సచ్చిన తన తాతలయే.

తను సదువు కతం జేసుకొని కమినిస్టు పార్టీలకు దిగిండు. అప్పటికే పెద్ద పంగోడు బుగ్గారావు దొర. కాంగ్రెస్ పార్టీల పలుకుబడి. కూలినాలోల్లు, మాలమాదిగోల్లు ఉచ్చలు బోసుకునే కాలం. తొచ్చి ఆల్లకు దాపుగ పిలబడ్డడు. తన పార్టీకి జవదెచ్చిండు.

తరతరాలపట్టుతో దొరతనం చెలాయిస్తున్న బుగ్గారావును యెందుకు గొరగాకుండ చేసిండు. ఆ యెత్తులు జిత్తులలో నుంచి పుట్టినయే ఈ గోరీలు. తప్పదు మంట మండాలంటె కట్టెలేయక తప్పదు.

పాలవ్యాను ఆదలబాదలగా లడలడా సప్పుడు జేసుకుంట కంకరరోడ్డు మీద పోతుంది. అప్పటికే యాల్లదిటినట్టుంది డ్రైవరు, పక్కన యింకోమనిసి కిందమీదైతుండ్రు.

ఇన్ని గోరీలకు కారణం, అంతమంది పెండ్లాలు ముండ మొయ్యటానికి కారణం తనుకూడా. కాని తను ఆమాట మెయిటికి వొప్పుకుంటాడా? బుగ్గారావు మీద పైచేయి సాధించటానికి, తన పార్టీ మనుషుల్లో పిసరంత ధైర్యం పెంచటానికి యియ్యన్ని చెయ్యక తప్పింది కాదు. అట్ల కాబట్కె కదూ యేండ్లతరబడి ఊరుకు ఊరు కోర్టుల సుట్టు తిరిగి పార్టీ బలపడ్డది? ఆ గోరీలు తన బలానికి, ఊరిమీది పట్టుకు ఆనవాల్లు కాదు? ఆ గోరీలను సూసేకదు యియ్యాల జెనం వొంగి వొంగి దండాలు పెడుతుంది? రంగారావు గర్వంగా సూసుకుంట నడుస్తుండు.

'దొరా! నీటముంచినా పాల ముంచినా తమరే - నమ్ముకున్న' గొల్లపెద్దులు యెస్కంగ నీల్లు నవులుకుంట అప్పుడు.

ఊరి బైటి నుంచి సూస్తె సంటర్ల ఆగిన బస్సు, జెనం కిటకిటలాడుతుండ్రు. ఊరికి పొయ్యేటోల్ల కంటె ఆడకూసొని సక్కీలు కొట్టెటోల్లే ఎక్కువ.

ఎవరో ప్యాంటు షర్టేసుకున్న పిలగాడు - రంగారావును సూసి పక్కకు తప్పుకోబోయిండు.

'యేంరా పిలగా యిట్రా' పిలిసిండు చెయ్యితో సైగ జేసుకుంట.

పిలగాడు బెయం భక్తితో దగ్గరకొచ్చి బిత్తిరి సూపులు సూస్తుండు.

'ఎవలి కొడుకువురా?'' భుజం మీద చెయ్యేసి అడిగిండు.

రేపటి తరం. తన పట్టునిలుపుకోవాలంటె - తన పెద్దరికం దక్కించుకోవాలంటె పల్కరించాలె. తప్పదు. ఆ పిలగాడు యేం జెప్పిండో కూడా యినకుంట ''ఆc ఆc బాగ సదువుకో'' అని ముందుకు కదిలిండు. బస్సు రొదబెట్టుకుంట కదిలింది. బస్సులోపల కాకిరి బీకిరి సప్పుడు. బస్సు దుమ్ముకు ముక్కుకు తుండుగుడ్డ అడ్డం పెట్టుకొని కాసేపు పక్కకు నిలబడ్డడు.

సంటర్ల జెనం గుంపులు గుంపులుగా ముచ్చెట బెడుతుండ్రు. శానా మంది చేతుల్ల యాపపుల్లలు. రంగారావు అలికిడికి కాలుతున్న సుట్టలు, బీడీలు ఆరిపోయినయ్.

చెట్టుకింద రాల్లను రాపుజేసుకొని కొంతమంది కూసుండ్రు. యెడమరోకు కొత్తింటి ముందు అరుగుల మీద యింకొంతమంది కూసుండ్రు. రంగారావును సూసి అంతా లేసిండ్రు. వొయిసుమల్లినోల్లు, యవారాలల్ల తిరిగెటోల్లు అయిన దిక్కు సూసుకుంట నిలబడితె, సోరపిల్లలు జపజప లుంగీలు సదురుకుంట యెల్లిపోయిండ్రు.

గొల్లపెద్దులు ఆ ఆరుగుల దిక్కు సూసుకుండు. సంటర్ల తను యిల్లు కట్టెటప్పుడు నలుగురు కూసుంటందుకు సవులతుంటది గదా అని అరుగులు కట్టిచ్చిండు. కాని తనే ఆయింట్లె కాపురం జేసేయాల్ల లేదు. ఇల్లు కట్టుకున్న నాడు తనెంత గర్వపడ్డడడు? నడూల్లె.. డాబాయిల్లు... తన రాత బాలేదు. ఆయింట్లె ఉండే అదురుస్టం లేదు. పెద్దులు చెయ్యి అనుకోకుంట నొసలు తాకింది.

రంగారావు నాలుగడుగులేసి పక్కన పెంకుటింట్లెకు పోయిండు. పెద్దులు సాయమాను కింది దాంకపోయి 'దొరా నాకేం జెపుతరు' అన్నడు కడుపుల గుబులుగుబులు అయితుంటె. జర్రసేపు ఆలోచించినట్టు జేసి 'రేపోసారి కలువు పెద్దులూ ఆలోచించుదాం। అన్నడు రంగారావు.

***

ఊల్లె రంగారావుకు యెదురులేదు. పోరాటం చేసి అలిసిపోయిన బుగ్గారావు యాగలేక అందిన కాడికి అమ్ముకొని నల్లగొండల పడ్డడు. ఇంగ ఆ

ఇన్ని గోరీలకు కారణం, అంతమంది పెండ్లాలు ముండ మొయ్యటానికి కారణం తను కూడా. కాని తను ఆమాట మెయిటికి వొప్పుకుంటాడా? బుగ్గారావు మీద పైచేయి సాధించటానికి, తన పార్టీ మనుషుల్లో పిసరంత ధైర్యం పెంచటానికి యియ్యన్ని చెయ్యక తప్పింది కాదు. అట్ల కాబట్కె కదూ యేండ్లతరబడి ఊరుకు ఊరు కోర్టుల సుట్టు తిరిగి పార్టీ బలపడ్డది? ఆ గోరీలు తన బలానికి, ఊరి మీది పట్టుకు ఆనవాల్లు కాదు? ఆ గోరీలను సూసేకదు యియ్యాల జెనం వొంగి వొంగి దండాలు పెడుతుంది? రంగారావు గర్వంగా సూసుకుంట నడుస్తుండు.

గ్రామ పంచాయితీల అంతో యింతో గట్టి మనిషంటె యెంకరెడ్డి.

యెంకరెడ్డిది రెడ్లగూడెం. తాల్లపెల్లి, రెడ్లగూడెం కల్సి గ్రామ పంచాయితి. యెంకరెడ్డి కాంగ్రెస్ పార్టీల తిర్గుతడు. అంతో యింతో పట్టు సంపాయించిండు. ఇగో ఆ యెంకరెడ్డి రంగారావు యింటికొచ్చిండు. లోపల్నుంచి కుర్చితెప్పించి యేపిచ్చిండు. యెంకరెడ్డి అట్ల రావటం కొత్తకాదు. ఇయ్యాల వస్తడని ముందేతెల్సు.


యెంకరెడ్డి యెన్క రెడ్లగేడెం బుంటు పుల్లయ నిలబడ్డడు.

''పుల్లయ కొడ్కు ముచ్చెట. పోలీస్టేషన్ల దర్కాస్తు పెట్టింద్రంట. మీరేదన్న రాయజేస్తరని..'' యెంకరెడ్డి వొచ్చిన ముచ్చెట చెప్పిండు.

''దొరా నేను తమర్ని కాదని యెన్నడుబోలె. నా కొడుకు పోరగాడు తెల్సితెల్వక యేదో జేసిండు'' - పుల్లయ చేతులు జోడించి పబ్బతిబట్టిండు.

''ఆడేడి - నీ కొడుకు? ఎంత తాగితె మాత్రం ఎవలు యేందని కాన్రాదా? ఆలికి అమ్మకు తేడా తెల్వదా? ఆ మాదిగోల్ల పిల్లను దొరికిచ్చుకొని.. పడేసి తన్నాలె గాడ్డికొడుకును'' రంగారావు పుల్లయ దిక్కు గుడ్లురుముకుంట అన్నడు.

పుల్లయ గోశితడిసినంత పనయింది. ఈ లంజ కొడుకు పోయిపోయి మాదిగోల్ల పోర్ని గుంజాల్నా? కొడుకును తిట్టుకుండు. రొండు శేతులు దించకుంట ''బుద్ధి గడ్డి తిన్నదయా. తమరే




ఈ తప్పు కాయాలె?'' గబుక్కున వొంగి రొండు కాల్లు పట్టుకోబోయిండు.

''సంగతి మీకు తెలిసిందే. ఆ పిల్ల యేదో వొంటరిగ దాపురించిందంట. గాడ్దికొడుకు కన్ను మిన్ను కానరాక..'' యెంకరెడ్డి నాలుగు బూతులు తిట్టిండు.

పుల్లయ కాల్లుజేతులు కడుపుల జొరబడుతుంటె పానంవుగ్గబట్టి నిలబడ్డడు. సాయమానుకింద కూసున్న జెనం యేం జరుగబోతుందో అని యెదురుసూస్తుండ్రు.

''యెంకరెడ్డిగారు! యేం జేద్దామంటరు?'' రంగారావు మన్సుల ఆలోచించుకుంటనే అడిగిండు.

''ఆ పిల్ల తండ్రిని పిలిపిచ్చి మాట్లాడ్రి. ఏమంటడో సూద్దాం.'' యెంకరెడ్డి అన్నడు.

''ఇగో మాదిగకొండయ యాన్నే వుండయా'' ఎవరిదో నిలబడ్డ మన్సుల నుంచి వో గొంతు యినబడ్డది.

కొండయ ముందుకొచ్చి రాతికడ్డీని దాపుజేసుకొని నిలబడ్డడు. రంగారావు కల్ల, యెంకరెడ్డికల్ల మార్చి మార్చి సూస్తుండు.

''ఏం కొండయా?'' రంగారావు మాటకు కొండయ రొండు శేతులెత్తి దండం పెట్టిండు. ఓ కాలుకున్న రబ్బరుచెప్పు యిడిసి అవుతలి మోకాలు మీద దాపుజేసుకుండు. నిలబడ్డ కాలుకు అరిగిపోయి ఉంగటం తెగిన చెప్పు.

''దొరా! సొంతం తెల్సు తమరికి. బంటోల్ల పిలగాడు.. వొంటరి పోర్ని దొరికిచ్చుకిని.. అట్లనేనా ఆయా.. సైమానికి తమరు లేరైతిరి. మా వోడు జోజప్ప ఆకాక మీదపోయి టేసన్ల దర్కాస్తుయేసె. ఇంగ యేంజేస్తరో.. పెద్దలు తమరికి తెల్వదా?'' కొండయ సొంతం రంగారావు మీదేసి నిలబడ్డడు.

రంగారావు కండ్లు మూసుకొని కంతలు వొత్తుకుండు. మంచైనా, చెడైనా ఊరి ముచ్చెట వూల్లెనే కతంగావాలె. స్టేషన్లకు పోవటం మొదలుబెడితె.. తన పెద్దరికం.. పట్టు.. గాల్లె కలుస్తయ్. ఆ పోరగాడు- సదువుకున్న ముండాకొడుకు. ఈ సందుల వొత్తుచ్చుకాని తర్వాత బిగిసిపోతడు. తండ్రి మొకం జూసినట్టు సూడాలె. పోరగాడు తన శెయ్యి కిందికొస్తడు. ఇటుబోతె యెంకరెడ్డి.. నడుంగలొచ్చి నందుకు ఆయిన మాటను నిలబెట్టినట్టయితది. యెంతైనా అక్కరొచ్చే మనిషి.

''కొండయా ముక్కు చెంపలేపిద్దాం యెందుకింత? స్టేషనుకుపోయి దర్కాస్తు యెన్కకు తెచ్చుకోరి'' రంగారావు తన ఆలోచన చెప్పిండు.

కొండయ నోరుతెర్సి యేదో చెప్పబోయిండు. ఎందుకొచ్చిన తంట? మాటకాదంటె ఆయినకు ఊరికి శెబర. రేపట్నాడు దేనికైనా అడ్డొస్తది. ముందే కడుపుల పేగుల్లేని బతుకు. రంగారావు సంగతి యాదికొచ్చింది.

''మా జోజప్పకు ఆమాట శెప్పురయా. నేను శెపితె పెడశెవినబెడ్తడు'' కొండయ కొడుకు మీదికి నూకిండు.

''సరే పిల్సుకరా మరి. యాడుండు?''

చెర్చిల ఉన్నాలయా. గీన్నేనాయె జెప్పున పోయి పిల్సుకొస్త.'' కొండయ శేతికర్ర పొడుసుకుంట బెయిటికి పోయిండు.

యెంకరెడ్డి మొకంలో నవ్వు. తన మాటకు రంగారావు విలువిస్తుండు. యెంతైనా పెద్దకుల మోడు. పార్టీ యేదయితేంది? యవారం తెల్సినోడు అనుకుండు.

బంటు పుల్లయకు పానం లేసొచ్చినట్టయ్యింది. దొర అడ్డుపడబటికి తన కొడుకు బెయిటపడుతుండు - లేకుంటె ఆడిపోరి - టేషన్ల బెడితె, తను తన కొడుకు ఆగమయ్యేయాల్ల. మనసులోనే దండంబెట్టుకుండు.

ఇంట్లె నుంచి రంగారావు కొడుకు స్టాలిన్ బెయిటికొచ్చిండు. జీతగాడు సూట్‌కేసు సంచి పట్టుకొచ్చి కార్లపెట్టిండు. స్టాలిన్ తండ్రి కాడికొచ్చి నిలబడ్డడు. ఆయినకు ఈ పంచాయితి సంగతి తెల్సు.

''కాంప్లైంట్ విత్‌డ్రా చేసుకొమ్మని చెపుతున్న. నలుగుట్ల పోరగాని శెంపలేపిద్దాం'' రంగారావు కొడుక్కు చెప్పిండు.

స్టాలిన్‌కు ఈ తీర్మానాలు తెల్సు. చిన్నగా నవ్విండు. ఓ వొకీలుగా తను యిట్లాంటి కేసులెన్ని సూడలేదు? అనుకుండు.

''బాపూ! రేపు కేసులు, అట్రాసిటి కేసులని యెన్ని పిర్యాదులు రావట్లేదు! ఎన్ని కోర్టులకొస్తున్నయ్? ఎన్ని కాంప్రమైజ్ అయితున్నయ్? ఎన్ని శిక్షలు పడుతున్నయ్? సూస్తలేమా?'' అన్నడు.

''చట్టముందిగదాని చెయ్యేస్తె రేపని కాంప్లైంట్. యేదో యవారం బెడిసికొడితె నువ్వు మాదిగోడని తిట్టినవని కాంప్లైంట్. ఈ చట్టమొకటి తగలబడి నానాతిప్పలు బెడుతుండ్రు. నాకు తెల్వక అడుగుత రంగారావు గారు! ఆ కులపోల్లే కేసులెందుకేస్తుంటరు? లంబాడోల్లుండ్రు, యాన్నన్న యేస్తుండ్రా? అల్లంత సక్కగ సదువుకొని బాగుపడ్డలేరు! ఇయ్యన్ని కాటికోటి యవారాలు కావు?'' అనుభవం తిన్న మనిషోలిగ అటిటు లోపిండు యెంకరెడ్డి.

''అయ్యన్ని పాల్తు కేసులు. ఇట్ల వొస్తయ్ అట్ల పోతయ్'' అనుకుంట స్టాలిన్ కారెక్కిండు.

రంగారావు కొడుకును సాగనంపుకుంట సంతృప్తిగా సూసుకుండు. తనకు యిద్దరు కొడుకుల గురించి బెంగలేదు. పెద్దోడు స్టాలిన్ పార్టీ కేసులతో యెట్లాగు బిజీ అయిపోయిండు. ఆని సంపాదన ఆనికుంది. చిన్నోడు లెనిన్ డాక్టరు. ఇయ్యాల్నో రేపో నల్లగొండల వో మంచి ఆసుపత్రి కట్టిస్తె బతుకుతడు.

అయినా తనకేమన్న కొదవా? నల్లగొండల ప్లాట్లు లేవా? మడిగలు లేవా? తన బామ్మర్దులతో కల్గిమందు యాపారాలు లేవా? అయినా తనకు ఊల్లె యిదేయిల్లు. తృప్తిగా నవ్వుకుండు. అవును. తను ఊల్లె డాబాయిల్లు కట్టుకుంటె సూసిన నాకొడుకులు కమినిస్టు నాయకుడు- పేదోల్ల నాయకుడు డాబాయిల్లా అని యేడ్వరు? అది తనకు మంచిది కాదు. పార్టీల గూడ పైస మీద యావున్న మనిషని చెడ్డపేరు. అందుకే గదూ తను అన్నీ వుండి యింతసాదాసీదా బతుకు బతుకుతుండు!

ఆలోచనలతో బెయిటికి సూసిన రంగారావుకు గొల్లపెద్దులు డాబాయిల్లు కనిపించింది. గుండెల్ల యేదో డబ్బుడం దిగబడినట్టుగా గిజగిజలాడిండు. మనసుల్నే మూల్గి తేరుకుండు. ఎదురుంగ పెద్దులు కనిపించిండు. ఆ నొప్పి మాయమై సన్నని నవ్వు మొకం మీద తారాడింది.

మాదిగ కొండయ వొచ్చి 'దొరా! మా జోజప్ప' అని కొడుకును సూపిచ్చిండు.

జోసెఫ్ తెల్లప్యాంటు, షర్ట్ టక్ చేసుకుండు. నల్లని రూపం... సున్నగ గీకిన గడ్డం. చేతిల బైబిల్...చెర్చి నుంచి సక్కగ వొచ్చినట్టుంది.

జోసెఫ్... అసలు పేరు ఆనందు. నల్లగొండల ఆస్టల్ల సదువుకునేటప్పుడు ఆనందరావుగ మార్చుకుండు. తర్వాత కిరస్తానోల్ల దాంట్లె కలిసి జోసెఫ్ చేర్చుకుండు. ఇపుడు జోసెఫ్ ఆనందరావు చెర్చి ఫాదర్. సదువుకున్నోడు - కిరస్తాని మతం - రంగారావన్నా, రాజకీయాలన్నా చిన్నసూపు.

జోసెఫ్ రంగారావుకు నమస్కారం పెట్టిండు. ఆ పెట్టే తీరులో ఊల్లెలేని కొత్తదనం కనిపించేసరికి యెంకరెడ్డి జోసెఫ్ కల్ల కిందికి మీదికి సూసిండు.

జోసెఫ్ కూసోవటానికన్నట్టు అటిటు సూసిండు. బెంచిమీద సోటు కనిపించింది. కాని తన తండ్రి అక్కడ కూసోలేడన్న సంగతి యాదికొచ్చి నిలబడ్డడు.

'జోసెబ్, యేంది గొడవ?' రంగారావు నిదానంగా అడిగిండు.

'ఆ బాస్టర్డ్... నా చెల్లెను..' జోసెఫ్ జరిగిన సంగతిని కోపంగా చెప్పిండు. తను ఏం చేయాలనుకుంటుండో కసిగా చెప్పిండు.

రంగారావు విని 'నువ్వనేది కరెక్టే. ఏదో తప్పయింది అంటుండు వొదిలెయ్యకూడదు?' రంగారావు సలహా చెప్పినట్టుగా చెప్పిండు.

'యెట్ల వొదుల్తరండి? తప్పు తప్పే. శిక్ష పడాల్సిందే' జోసెఫ్ శివ్వున లేవబోయిండు.

రంగారావు గొంతు సరాయించుకొని 'జోసెఫ్ తప్పులు చేయటం సహజం. అది వొప్పుకున్నంక వొదిలేయాలె. గోటితో పొయ్యేదాన్ని గొడ్డలిదాంక తెచ్చుకోవద్దు. అయినా తప్పు చేయనోడెవడు?' అన్నడు. ఆ గొంతులో ఏదో కరకుదనం యినిపించింది.

జోసెఫ్ నుదుటిమీద చెమట బట్టింది. రంగారావు దేన్ని దృష్టిలపెట్టుకొని అంటుండో అర్థమైంది. తను విజయవాడ ఫాదర్ ట్రెయినింగ్ కోసం పోయినపుడు ఆంధ్ర పిల్లతో పరిచయం.



## ఆ ఒక్కటీ వద్దు

ఈ అందాల గుమ్మ రిధిమాకపూర్. అవును. రిషి, నీతూ సింగ్‌ల గారాల పట్టి. సినిమా నటి కావాలని అసలు ఆశపడని అందాల బొమ్మ ఈమె. కానీ, సినీ తారల స్టయిల్స్ అంటే మాత్రం చాలా యిష్టపడ్తుంది. ఫాషన్స్ అంటే మక్కువ పెంచుకున్న రిధిమా కపూర్ లండన్ కాలేజ్‌లో బెస్ట్ ఫాషన్ స్టూడెంట్‌గా అవార్డ్ కూడా అందుకుంది. అప్పుడోసారి- ఒక పెళ్లికి వెళ్లినపుడు అక్కడ భరత్ సహానీతో పరిచయం అయి అదికాస్తా ప్రేమగా మారింది. ఒక చీకటి వేళ లండన్ రెస్టారెంట్‌లో.. కాండిల్ లైట్స్ వెలుతుర్లో- అతను తనని ప్రపోజ్ చేసిన క్షణాలు చాలా అద్భుతమైనవిగా వర్ణిస్తుంది. భరత్‌లో ఇప్పటి వరకూ నచ్చనిదంటూ ఏదీ లేదంటూనే... పెళ్లయితే మరి ఏమో చెప్పలేనంటూ ఫక్కున నవ్వుతుంది. భవిష్యత్‌లో అతని గార్మెంట్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్‌కి చేదోడుగా వాదోడుగా వుంటుందిట. అది సరే.. భరత్ కంటే ముందు ఎవరితోనైనా ప్రేమలోపడి, గుండెదెబ్బలు తాకించుకున్న సంఘటనలేమైనా వున్నాయా అంటే... 'హుష్..' అంటూ వేలు చూపెడ్తోంది. ఉష్, గప్‌చిప్.


పెండ్లయింది. ఇష్టపడి తనతో లేసొచ్చింది. తర్వాత ఆమె భర్త – కేసులు – గొడవలు – గబుక్కున ఎవరో సత్తువ గుంజినట్టుగా అయింది. గొడ్డలి అన్న మాటకు వొనుకుడు బుట్టింది. ఊరి బెయట గోరీలు కండ్లల్ల మెదిలినయ్. గొంతు తడారిపోయినట్టయింది.


తనను యిక్కడికి తీసుకొచ్చేటప్పుడు తండ్రి చెప్పిన మాటలు యాదికొచ్చినయ్. తన తెలివి, శక్తి సరిపోదని తెల్సు.

'తమరే ఆలోచించి చెప్పురి' నీరసంగా అన్నడు జోసెఫ్. 'పిలగానితోని తప్పయిందని వొప్పిద్దాం. ముక్కు చెంపలేపిద్దాం. నువ్వు నాయినను తీస్కొనిపోయి దర్కాస్తు యెన్కకు తీస్కో. స్టాలిన్ బాబు కూడ వుంటడు. అవసరమనుకుంటె తీస్కపో' రంగారావు యింక చెప్పేదేం లేనట్టుగా అన్నడు.

జోసెఫ్ తల్కాయ ఆడించు కంట పోయిండు. యెంకరెడ్డి వొచ్చిన పనయినట్టుగా లేసి రంగారావుకు చెప్పి స్కూటరు స్టార్ట్ చేసిండు.

గొల్ల పెద్దులు అట్లనే నిలబడటం చూసి 'ఏం జేద్దాం పెద్దులూ?' అన్నడు. పెద్దులు రాతికడ్లిగ కదలకమెదలక నిలబడితె 'ఆ సర్పంచి యాడుండో పిల్సుకరా' అని యింట్లె కల్లబోయిండు.




***

రంగారావుకు ఆలోచనలు ముసిరినయ్. తను కమినిస్టు నాయకుడు నిజమే. తను కూలినాలితో, మాల మాదిగలతో కలిసి పనిచేస్తడు. కాని తను కూలోడు కాదుగా! మాలోడో, మాదిగోడో కాదుగా! తను పుట్టింది వొండెకరాల భూస్వామింట్లె. మరి తను కమినిస్టు పార్టీల యెందుకు పని జేస్తుండు? ఎందుకంటె బుగ్గారావు కాంగ్రెస్ పార్టీల వుండి దొరగా చెలామని అయితుండు. బుగ్గారావును యెదుర్కోవాలంటె తనకోపార్టీ, జెనం అండ అవసరం కాబట్టి. లేకపోతే ఈ అలగా జెనానికి యేదో వొరగబెట్టాలనా?

పార్టీని అడ్డంపెట్టుకొని తను అనుకున్నది సాధించిండు. బుగ్గారావును తొక్కి తను దొరా అని పించుకుంటుండు. అయినా తన సుట్టిర్కాలన్నీ దొరలయ్, భూస్వాములయ్ కాదు? ఇంతెందుకు తనకు పిల్లనిచ్చిన మామ కాంగ్రేసు మాజీమంత్రి – దొర కాడు? తను సాదాసీదాగా గడిపే సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నట్టు సూపించుకోవటానికి గాదు?

సర్పంచి సైదులొచ్చిండని చెప్పితె రంగారావు బైటికొచ్చిండు.

'ఏం సైదులూ' అనుకుంట రంగారావు కుర్సీల కూసుండు.

సైదులు కమినిస్టు కార్యకర్త. అంతకుమించి రంగారావుకు నమ్మినబంటు. రంగారావు మూడు దఫాలు సర్పంచిగ జేసి తర్వాత రిజర్వేషనైతె సైదుల్ని పెట్టిండు.

రంగారావుకు మండలాధ్యక్షునిగా అవకాశమొచ్చింది. మల్ల అవకాశం రాక పార్టీపెద్దగా మిగిలిండు. సైదులు బెరుకుబెరుకుగ బెంచిమీద కూసుండు. 'ఏం సైదులు? ఈ గొల్లపెద్దులు ఒకటే పదిహేను దినాలసంది పానం దీస్తుండు. ఇల్లు గ్రామ పంచాయితికి తీసుకొమ్మని. యేం జేద్దామంటవ్?' పైమాటకు అడిగినట్టుగా అడిగిండు రంగారావు. అప్పటికే నిర్ణయానికొచ్చిండని సర్పంచి సైదులుకు తెల్సు. తనమీద పెట్టుకోకుంట సర్పంచ్ మీద పెట్టినట్టు జెనానికి సూయించుకోవటానికియిట్లడుగుతుండు.

గొల్లపెద్దులు సెంటర్ల యిల్లు కట్టినసంది రంగారావు మనసు సద్దగట్కోలిగ తుకతుక ఉడికిపోవటం తనకు తెల్సు. కొత్తగొచ్చిన ఆఫీసర్లు రంగారావు పేరు పెద్దగ యిని సంటర్ల డాబాయిల్లు ఆయనదే అనుకొని పెద్దులింటికి బోయి అడుగుతరు. అది రంగారావుకు ముద్దె పచ్చిమిరపకాయబెట్టినట్టు మంతది.

అది మన్సుల బెట్టుకునే పెద్దులు అరుగుమీద అందరు కూసున్నా రంగారావు కూసోడు. గొల్లపెద్దులు అడిగిండు కూడ. తమరు అరుగుమీద కూసుంటె తప్పా? నేను మీ పార్టీ మనిషినే గదా? అని.

రంగారావు మాట దాటేసి పోయిండు. అయినా తనకు తెల్వదు రంగారావు గుణం? తన కంటె తేటగ యెవడు కనపడొద్దు. తనకంటె పైకి యెవడు పోవొద్దు. అది మన్సుల బెట్టుకొనే ఆయింట్లె దయ్యాలున్నయని పుకారు లేవదీసిండు. అది నమ్మిన పిచ్చిజెనం గాబరా పడ్డరు. దయ్యాలు కనపడినట్టే పూనకాలు తెచ్చుకొని కంపుకంపు జేసిండ్రు. ఆమాట అటిటుపోయి పెద్దులు శెవులపడ్డది. అయ్యాల నుంచి తిండి నిద్ర లేకుంట మనాదిపెట్టుకుండు.

పియ్యిదిని పిడ్కతిని సంపాయించి యిల్లుగట్టె – యియ్యాల నిట్టనిలువున వొదిలిపెడితె యెవడు కొంతడు? యెట్ల యెట్లని తొక్కులాడుతుంటె గ్రామ పంచాయితికి కొంటరు దొరను అడిగి సూత్రి అని చెప్పించింది కూడ ఈయినే కాదు? అంతజేసి నేరని నల్లోలిగ కూసుండు తను అనేదేముంది?

'సంటర్ల ఉంది. పాపం పెద్దుల్నుగూడ ఆదుకున్నట్టుంటది. తతిమ్మా యవ్వారం సూసుకోవటానికి తమరుండ్రుగా! అట్లనే గానీయిరి' సైదులు తను అనాల్సిన మాటన్నడు.

టకటక మాటముచ్చటయ్యింది గాడ్డికొడుకు యెవడన్న యెగేస్తె మనసేడ మార్చుకుంటడోనని యెంటనే కాయితాలు తెప్పించి రాయించిండు.

తన బతుకు మల్ల పాతూల్లె గుడిసే అనుకుంట పోయి పెద్దులు యేలుముద్దెరేసిండు. అంత బయాన తీస్కొని కండ్లల్ల దుక్కం దునుకుతుంటె గిరుక్కున యెన్కకు మల్లిండు.

రంగారావు మనసుల సంతృప్తిగా నవ్వుకుండు. లేకుంటె గొల్లలంజకొడుక్కు సంటర్ల డాబానా? చూసి తట్టుకుంటాడా! దొరపుట్క గాదు పుట్టింది?

గొల్లోడు పాతిండ్లకు పోతడు.

తను రొండు దినాలల్ల సున్నాలేపిచ్చి గ్రామ పంచాయితీ బోర్డు తగిలిస్తడు. అప్పుడు .... తను కాలు మీద కాలేసుకొని అరుగుల మీద కుసోడు?

తేలికబడ్డ మనసుతో లేసిండు పార్టి రంగారావు. ★